
# కర్నూలు | నంద్యాల
# వార్త

26 సెప్టెంబర్ 2025 శుక్రవారం పేజీలు 4


## రక్ష హాస్పిటల్ భాష హాస్పిటల్ సీజింగ్

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ఆదేశాలు



**కర్నూల్ హాస్పిటల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఛాంబరులో జరిగిన జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ (పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం) సమావేశంలో రెండు ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారుఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం అమలు తీరుపై సమీక్ష నిర్వహించరు కమిటీ చర్చ అనంతరం కోడుమూరు భాష ఆసుపత్రిపై ప్రైవేట్ కేసు నమోదు చేయాలని అలాగే కర్నూలులో రక్ష ఆసుపత్రి నిర్లక్ష్యంతో ఒక గర్భిణీ మరణానికి కారణమైనందున ఆ ఆసుపత్రిపై కేసు నమోదు చేసి సీజ్ చేయాలని తీర్మానించారుకమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇకపై ఇటువంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడే ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 7 వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి లక్ష్మీరాజ్యం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. శాంతికళ, సి.ఐ. తబ్రేజ్, ఎన్జీవో ప్రతినిధి డా. బాలమద్దయ్య, నోడల్ ఆఫీసర్ డా. నాగప్రసాద్ బాబు, ప్రోగ్రాం కన్సల్టెంట్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల వలన నష్టపోయామని రోడ్డెక్కిన రైతన్నలు

– పల్లవి సీడ్స్, వెంకటేవ్వర సీడ్స్ యామాన్యాలపై చర్యలు తీసుకోవాలి



**నందికొట్కూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**
మొక్కజొన్న నకిలీ విత్తనాల వలన తీవ్రంగా నష్టపోయమాని కంపెనీలపై మరియు విత్తనాలు అమ్మిన దుకాణాల యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆదుకోవాలని రైతన్నలు కోడ్డెక్కి నిరసన తెలిపారు. గురువారం పట్టణంలోని దాదాపు 100 మంది రైతులు 91 33డికాల్బు, 135జిల్లు, 117 అనంత్ విత్తనాలను స్తానిక పల్లవి సీడ్స్ మరియు వెంకటేశ్వర సీడ్స్ షాపులలో కొనుగోలు చేసి విత్తడం జరిగిందని అయితే పంట రాలేదని, ఒక్కోక్క దానికి 5 కంకులు విత్తనాలు లేకుండా కాశాయని పెట్టిన పెట్టుబడి మొత్తం నాశనం అయిందని రైతులు కె.జి.రోడ్డుపై భైఠాయించి నిరసన తెలుపదంతో కొంత సేపు ట్రాఫిక్ స్థంభించి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. రైతులకు మద్దతుగా వామపక్షాలు పాల్గొని రైతులను ఆదుకోవాలని నకిలీ విత్తనాలు అమ్మిన దుకాణాల యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని పోలీసు స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ఎస్సై చంద్రశేఖర్ మండల వ్యవసాయశాఖ అధికారి పి.షేక్షావలి తో చర్చించారు. రైతులతో పాటు పొలం వెళ్ళి పంటలను పరిశీలిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. పొలంలో పంటను పరిశీలించిన ఏవో సంభంధిత సైంటిస్టులను పిలిపించి పంటను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామని ఈ విషయం ఉన్నతాధికారులతో చర్చించడం జరిగిం దని రైతులు ఆంధోళన పడవద్దని నివేదిక రాగానే న్యాయం చేస్తామన్నారు. అంత వరకు పల్లవి సీడ్స్, వెంకటేశ్వర ఏజెన్సీ సీడ్స్ షాపులలో 20 రోజుల పాటు అమ్మకాలు నిలిపివవేయాల ని ఆదేశించినట్లు ఏవో తెలిపారు. రైతులు వామపక్ష నాయ కులు ఎం.నాగేశ్వంరావు, పక్కీర్‌సాహెబ్, వై.నరసింహులు, పిక్కిలి వెంకటేశ్వర్లు, వి.రఘురాంమూర్తి, ఎం.శ్రీనువాసులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు..కనిపించని మినాయింపు..

: లభించని ఉపశమనం..
: వినియోగదారుల ఆశలు ఆవిరి..
: వినియోగదారుల జీవితంలో ప్రతిబింబించని జీఎస్టీ..
: అధికారుల పర్యవేక్షణ విఫలం..
: ఓల్డ్ స్టాక్ పేరుతో పాతరేట్లకే విక్రయాలు..

**కోసిగి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**
"తాజాగా జీఎస్టీ విధానాల్లోని అవకతవకలను సరిచేస్తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ–2ను ప్రకటించింది.. ఈ విధానం ప్రకారం పలు వస్తువులకు ఇప్పటి వరకు అధికంగా విధించబడ్డ పన్నుల శాతాన్నిన తగ్గించారు.. దీంతో పలు ముఖ్యమైన, నిత్యం వాడుకునే వస్తువుల పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి.. ఈ విధానం సెప్టెంబరు 22 నుంచే అమల్లోకి వచ్చింది.. దీని ప్రకారం దుకాణాల వారు జీఎస్టీ తగ్గింపును అమల్లోకి తీసుకురాలేదు.. ముఖ్యంగా నిత్యావసర సరుకుల విషయంలో ఈ తగ్గింపు ప్రజలకు చేరడం లేదు.. ఆయా దుకాణాలు, మార్టులు జీఎస్టీ తగ్గింపును అమల్లోకి తీసుకురాకుండా యధావిధిగా పాత రేట్లకే అమ్మతున్నారు.. దీంతో కేంద్ర ప్రభుత్వం తగ్గించినప్పటికీ ఆయా ఫలాలు ప్రజలకు అందడం లేదు.. ఈ విషయమై ఎవరికి ఫిర్యాదు చేయాలో ప్రజలకు కూడా అర్థం కావడం లేదు.. పట్టించుకునే నాధుడే లేకపోవడంతో కొన్ని దుకాణాలు ఆడింది ఆటగా..పాడింది పాటగా జరిగిపోతోంది"..
జిల్లా వ్యాప్తంగా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఇప్పటి వరకు ప్రజలకు కనిపించడం లేనట్లు తెలుస్తోంది.. ప్రభుత్వం కొత్త రేట్లు అమలు చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ మార్కెట్లో మాత్రం వ్యాపారులు ఓల్డ్ స్టాక్ పేరుతో పాత రేట్లకే సరుకులు విక్రయిస్తున్నారు.. ఈ కారణంగా వినియోగదారులు ఆశించిన ఉపవమనం అందక, తీవ్ర నిరాశాలో మగ్గుతున్నారు.. వినియోగదారుల మాటాల్లో చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం తగ్గించింది కాబట్టి మేము తక్కువ ధరలకు సరుకులు కొనుక్కోవాలని ఆశించాం..కానీ ఇప్పటికీ పాత రేట్లకే బిల్లులు వేస్తున్నారు.. ఇది మోసం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. కొత్త రేట్లను అమలు చేయకపోవడం పట్ల ప్రభుత్వంపై ప్రజల నమ్మకం తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది..

**వ్యాపారుల వాదన మరోలా:–**
కాగా వ్యాపారుల వాదన వేరేలా వినిపిస్తుంది.. తాము పాత రేట్లకే సరుకులు తెచ్చుకున్నట్లు వాటిని కొత్త రేట్లకు అమ్మితే తమకు నష్టం వస్తుందని వారు వాపోతున్నారు. అయితే వినియోగదారులు దీన్ని అంగీకరించడం లేదు.. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల కోసం, దాని ప్రకారమే విక్రయించాలి..మరీ జీఎస్టీ తగ్గింపు ప్రయోజనం మాకు రాకపోతే ఎలా అంటూ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు..

**వీటికి మూడు ప్రధాన కారణాలు:–**

**1.పాత స్టాక్ ఇన్‌వెంటరీ:–**
వ్యాపారులు ముందుగా కొనుగోలు చేసిన వస్తువులను పాత రేట్లలో విక్రయించడం వల్ల కొత్త జీఎస్టీ రాయితీ వినియోగదారులకు చేరడం లేదు..వాటికి సైతం జీఎస్టీ అన్వాయిస్తేనే తాము వస్తువులను జీఎస్టీ ప్రకారం విక్రయిస్తామని చెబుతున్నారు..

**2.పర్యవేక్షణ లోపం:–**
సంబందిత అధికారులు మార్కెట్లలో అకస్మాత్తుగా తనిఖీలు జరిపి, కొత్త రేట్ల అమలు జరుగుతోందా లేదా అనఅఇ చూడాలి.. కానీ ఇలా జరగడం లేదు. జీఎస్టీ అమలు చేసినప్పటి నుండి సంబందింత అధికారులు పర్యలేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది..కాబట్టి వెంటనే పర్యవేక్షించాల్సి బాధ్యత అధికారులపై ఉంది..

**3.మార్గదర్శకత లేకపోవడం:–**
పాత స్టాక్‌ను కొత్త రేట్లతో ఎలా సమన్వయం చేయాలి అనే స్పష్టత లేకపోవడం కూడా సమస్యను మరింత జఠిలం చేస్తోంది.. దీనిపై ప్రజల ఆగ్రహం బయటపడుతోంది.. ప్రభుత్వం తగ్గించింది అని వార్తల్లో మాత్రమే చూస్తున్నాం కానీ దుకాణాల్లోకి వెళ్లినప్పుడు మాత్రం అదే పాత రేట్లు..మరి ఇది మోసం కాదా ఏమిటీ అని వినియోగదారులు మండి పడుతున్నారు.. వారు స్పష్టంగా కొత్త రేట్లు అమలు చేయకపోతే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..



**జీఎస్టీ 2.0తో ఎస్‌డిఏ ప్రభుత్వం ప్రచారాలు:–**
2014లో ఎస్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ అంతర్జాతీయ క్రూడాయిల్ ధరల ప్రకారం ఏ రోజు కూడా పెట్రోల్ ధరలు తగ్గించబడలేదు.. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగినప్పుడు మాత్రం ఇక్డక పెట్రోల్ ధరలు పెంచి దర్జాగా పెట్రోలియం కంపెనీలు దండుకున్నాయి.. వాస్తవంగా ఈ రోజు అంతర్జాతీయంగా ఉన్న క్రూడాయిల్ ధరలను అనుసించి పెట్రోల్ ఒక లీటర్ దాదాపు రూ.75లకే ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉన్నప్పటికి రూ.110లు ఉందంటే ఎంత దోపిడీ జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు.. ఇవన్నీ సరిచేయకుండా ఎన్‌డిఎ ప్రభుత్వం జీఎస్టీ 2.0 పేరుతో తగ్గింపులు చేసామని సంబరాలు చేసుకుంటూ ప్రచారాలకు దిగడం ప్రజలను నివ్వెరపరుస్తోంది.. ఈ రోజు జీఎస్టీ 2.0 పేరుతో తగ్గింపు చేసారని అంటే ఇన్ని ఏళ్లుగా మమ్మల్ని అధిక పన్నులతో దోచుకున్నట్లే కదా అన్నది ప్రజల ప్రశ్న.. వీటన్నింటినీ మించి ప్రతి రంగాన్ని ప్రభావితం చేసే పెట్రోలియం ధరలను జీఎస్టీ పరిధిలోకి ఎందుకు తీసుకురాలేదన్న సామాన్య ప్రజల ప్రశ్నకు కేంద్రంలోని ఎస్‌డిఏ ప్రభుత్తం నుంచి సమధానం లేదు.. కాగా జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చిన తరువాత ధరలు తగ్గినా ఇంకా పాత ధరలకే కొంత మంది అమ్ముతున్నట్లు సమాచారం..

## మంత్రిని కలిసిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి

– నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి



**ఆలూరు, సెప్టెంబరు25, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను గురువారం మర్యాదపూర్వకంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టుకు కృషి చేయాలని, దెబ్బతిన్న రోడ్లకు నిధులు మంజూరు చేసి బాగు చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఉల్లి జాబితాలో.. గోల్మాల్..!?

: జాబితా సిద్ధంలో విఏఏలులో ఒప్పందం..?
: ప్రభుత్వ ఖజానాకి గండి..!
: పర్యవేక్షణలో మండల స్థాయి అధికారులు విఫలం.

**ఆదోని, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



ఉల్లి సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర దొరకక ఉల్లి పంట పొలాలను పొలాల్లోనే వదిలేస్తూ మరికొందరు రోటవేటర్ ద్వారా మరి కొందరు పశువుల ద్వారా పంటలను చెడుపుతున్నారు. వేలకు వేలు అప్పు కోసి పంట దిగుబడి కోసం పెట్టుబడి పెడితే పంట పండిన తర్వాత గిట్టుబాటు ధర దొరకక పోవడంతో రైతన్నలు అప్పుల పాలవుతూ నష్టపోతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించి ఉల్లి సాగు చేసిన రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని ఉద్దేశంతో హెక్టారుకు 50 వేలు చొప్పున రైతన్నకు అందించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకుగాను పంట నమోదు జాబితాను వ్యవసాయ అధికారులు సిద్ధం చేయాలని ఆదేశించడంతో గ్రామస్థాయిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉల్లి పంట నమోదును జాబితాను సిద్ధం చేస్తున్నారు.
:ఉల్లి పంట జాబితా తయారీలో గోల్మాల్. కొన్ని గ్రామాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు వేసిన ఉల్లి పంటలను నమోదు చేయటంలో కొందరి అనుకూలంగా మారి పంట సాగు తక్కువ చేసిన జాబితాలో మాత్రం హెక్టార్లలో పంట సాగు జాబితాలను సిద్ధం చేస్తున్నట్లు కొందరి రైతుల దగ్గర నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. :ఉల్లి రైతులతో లో ఒప్పందం...? 4ఉల్లి జాబితా తయారు చేయడంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు కొందరి రైతులతో లో ఒప్పందం కుదుర్చుకున్నారా...? ఒప్పందం కుదుర్చుకొని ఉల్లిపంట సాగు కొంచెం చేసినా జాబితాలో మాత్రం ఎక్కువ పంట సాగు చేసినట్లు జాబితాలో పేర్లు నమోదు చేసి రైతులతో లో ఒప్పందం కుదుర్చుకున్నారని కొందరు రైతులు ద్వారా ఆరోపణలు వస్తున్నాయి ఏదేమైనాప్పటికీ ఇంకా చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకి గండి పడుతుందని విశ్లేషలకు విశ్లేషకులు.
:ఆదోనిలో గతంలో గోల్మాల్. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొందరు అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆదోని నియోజకవర్గం లో రైతు బ్యాంక్ ఖాతా నంబర్లు ఎంటర్ చేయకుండా తమ బంధువుల ఖాతాలను ఎంటర్ చేసి ఇన్పుట్ సబ్సిడీ అమోంట్ ను దారి మళ్లించి సొమ్ము చేసుకున్న దాఖలాలు పోలేదు తీరా కొందరు రైతులు తిరగబడ్డదంతో నిజాలను ఒప్పుకొని కొంతమేర రైతులకు చెల్లించినట్లు సమాచారం ఆదోనిలో ఈ స్థాయిలో మేధావులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఉంటే మండల స్థాయి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని గతంలో జరిగిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా మండల స్థాయి జాబితా సిద్ధం చేయటంలో అడ్డుకట్ట వేస్తారో లేదో వేసి చూడాల్సి ఉంది. మండల అధికారులు పర్యవేక్షణ లోపం....! ఉల్లి జాబితా సిద్ధం చేయడంలో మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో పర్యవేక్షించి జాబితాను సిద్ధం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. మండల స్థాయి అధికారులు పంట పొలాలను పరిశీలించి పంట సాగు చేసిన విస్తీర్ణాన్ని నమోదు చేస్తే బాగుంటుందని గ్రామస్థాయి రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో పర్యవేక్షించి పంట సాగు చేసిన పొలాలను జాబితా సిద్ధం చేస్తే బాగుంటుందని రైతన్నలు ఆపోచున్నారు

## ఈసీ నిబంధనల మేరకు మార్పులు

: కొత్త పోలింగ్ స్టేషన్లపై సూచనలు ఇవ్వాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ స్టేషన్లలో మార్పులు, చేర్పులు ఉంటాయని, కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లపై రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచనలు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి కోరారు. గురువారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... "ఓటర్ల నమోదు, తొలగింపు వంటి విషయాలపై సూచనలు ఇవ్వడానికి ప్రతి పార్టీ తరఫున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి, లిస్టును ఎన్నికల అధికారులకు అందించాలని సూచించారు. జిల్లాలో కొత్తగా 237 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాల్సి వస్తోందని, గతంలో ఒక్కో స్టేషన్‌కు 1500 ఓటర్ల పరిమితి ఉండగా, కొత్త నియమాల ప్రకారం దానిని 1200కి కుదించామని, మిగిలిన ఓటర్లను సమీప పోలింగ్ స్టేషన్‌కు మార్చుతున్నామని తెలిపారు.
ఈ వివరాలను విజయవాడ ఎన్నికల అధికారికి వెంటనే పంపాలని ఎన్నికల సెల్ సూపరిండెంట్ మురళికి ఆదేశాలు జారీ చేశారు." డిఆర్ఓ వెంకటనారాయణమ్మ మాట్లాడుతూ... "ఫారం 6, 7, 8 సంబంధించి ప్రస్తుతం ఉన్న 976 పెండింగ్ దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని, కొత్త ఓటర్ల నమోదు కోసం జూనియర్ కాలేజీల విద్యార్థులను కూడా చేర్చే చర్యలు చేపడతామని తెలిపారు." డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, బహుజన సమాజ్ వాదీ పార్టీ జిల్లా ఇంచార్జ్ అరుణ్ కుమార్, టిడిపి తరఫున ఎల్.వి. ప్రసాద్, జనసేన పార్టీ తరఫున తల్లా మంజునాథ్ (డైరెక్టర్, వాల్మీకి కార్పొరేషన్), బిజెపి నేతలు పి.టి. సాయి ప్రదీప్, కె. వెంకటేశ్వర్లు, ఎన్నికల సెల్ సూపరిండెంట్ మురళి పాల్గొన్నారు.

## నిరుపేదల నడ్డి విరుస్తున్న మద్దికేర భారత్ గ్యాస్ ఏజెన్సీ

**నిబంధనలకు విరుద్ధంగా భారత్ గ్యాస్ సిలిండర్‌పై అక్రమ వసూలు సిలిండర్పై 40 రూపాయల నుండి 60 రూపాయల వరకు ఎక్కుమద్దికేర శ్రీ సాయి భారత్ గ్యాస్ నిర్వాహకులు వసూళ్లుసంబంధిత అధికారులు ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి**




**చిప్పగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిబంధనలను అతిక్రమించి గ్యాస్ సిలిండర్ పై 40 రూపాయల నుండి 60 రూపాయల వరకు అధిక రుసుం వసూలు నిరుపేదల నడ్డి విరుస్తున్న సంఘటన చిప్పగిరి మండలంలో భారత్ శ్రీ సాయి మద్దికేర ఏజెన్సీ నిర్వాహకులు చేస్తున్న వైనం బయటపడింది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక గ్యాస్ సిలిండర్ పై డెలివరీ 920 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, దీనికి విరుద్ధంగా 960 రూపాయలు, 980 రూపాయలు, వెయ్యి రూపాయల వరకు మద్దికేర వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు, మండలంలో ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదేమి అన్ని అడిగితే సమాధానం దాటవేస్తున్నారు. చిప్పగిరి మండలంలో 16 గ్రామాల్లో ఉండగా, దాదాపు మద్దికేర శ్రీ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ అధిక గ్రామాల్లో సిలిండర్ కలెక్షన్లు ఉన్నాయి. ఇదే అదనగా చేసుకున్న నిర్వాహకులు అక్రమ వసూలు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. నిరుపేదలతో నిబంధనల ప్రకారం సిలిండర్ పై డబ్బులు వసూలు చేయకుండా దౌర్జన్యంగా వసూలు చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. చిప్పగిరికి మిగతా ఏజెన్సీలు వస్తున్నప్పటికీ భారత్ గ్యాస్ మద్దికేర ఏజెన్సీ మాత్రం ముక్కు పిండి 40 నుండి 60 రూపాయల వరకు యదేచ్ఛగా వసూలు చేస్తున్నట్లు మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, తదితర అధికారులు మద్దికేర శ్రీ సాయి గ్యాస్ వాటిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, జిల్లా కలెక్టర్ కలిసి ఆధారాలతో సహా లిఖితమైన ఫిర్యాదును కూడా చేస్తామని కొందరు భారత్ గ్యాస్ కనెక్షన్ బాధితులు ప్రభాతవార్తతో గురువారం ఆరోపించారు.

## చిరస్మరణీయురాలు టిడిపి నాయకులు బండి జయరాజు మాతృమూర్తి

**పగిడ్యాల, సెప్టెంబరు 25, ప్రభాతవవార్త :**
నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి ముఖ్య అనుచరుడు నందికొట్కూరు నియోజకవర్గం మాజీ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్‌చార్జి, నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ బండి జయరాజు మాతృమూర్తి పగిడ్యాల సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బండి భాగ్యమ్మ చిరస్మరణీయురాలనీ టిడిపి సీనియర్ నాయకులు లోకానందరెడ్డి అన్నారు. పగిడ్యాల మండలం నెహ్రూనగర్‌లోని

2లో




## శ్రీశైలంలో నాల్గవరోజు..
## దసరా మహోత్సవాలు

: కూష్మాండదుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన భ్రమరాంబికాదేవి




**శ్రీశైలం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
శ్రీశైలంలో దసరా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి నాల్గవరోజులో భాగంగా నేడు కూష్మాండదుర్గ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు అమ్మవారి ఆలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై కూష్మాండదుర్గ అలంకారంలో ఉన్న అమ్మవారికి పలురకాల పూలతో అలంకరించి బిల్వాదళాలతో శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు,వేదపండితులు వేదమంత్రాలతో మంగళవాయిద్యాల నడుమ సుగంధ ద్రవ్యాలతో ధూపదీప నైవేద్యాలతో పూజించి మంగళ హారతులిచ్చారు శ్రీభ్రమరాంబికాదేవి కూష్మాండదుర్గ అలంకారంలో అలానే శ్రీమల్లికార్జునస్వామి అమ్మవారు కైలాసవహనంపై ఆశీనులను చేసి ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చరు అనంతరం వైభవంగా గ్రామోత్సవానికి బయలుదేరగా ఉత్సవమూర్తుల సంప్రదాయ నృత్యం నాట్యల నడుమ శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంగా విహారించగా గ్రామోత్సవంగా కదలివస్తున్న శ్రీస్వామి అమ్మవారిని భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు ఉత్సవ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు దంపతులు, అధికారుల,పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ అన్నపూర్ణదేవిగా అమ్మవారు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** స్థానిక అమ్మవారిశాలలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు, ఆర్యవైశ్యసంఘం, కార్యవర్గసభ్యుల ఆధ్వర్యంలో శరన్నవ రాత్రులు కొనసాగుతున్నాయి. అమ్మవారు గురువారం శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి తిరివీధి వెంకటసుధీంద్ర(టివిఎస్ మినరల్స్), మాడిశెట్టి లక్ష్మీదేవమ్మ కుమారుడు మాడిశెట్టి రాఘవేంద్ర, యన్.వి. యస్.నూకల వెంకటేశ్వర్లు, కుమారులు, జి.విజయ్ కుమార్ వాణి షోరూం, కుటుంబ సమేతంగా అర్చనసేవాభక్తులుగా ఉన్నారు. కీర్తిశేషులు టి.యస్.క్రిష్ణమూర్తి ధర్మపత్ని టి.అన్నపూర్ణమ్మ, కుమారులు, తిరివీధి వెంకట సుధీంద్ర(టివిఎస్ మినరల్స్), సర్విశెట్టి యశ్వంత్(శ్రీ సాయిశంకర్ మెడికల్స్) విందు దాతలుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం జిల్లా నాయకులు తిరివీధి రమేష్(టివిఎస్), డాక్టర్.రాంప్రసాద్, ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయిప్రసాద్, ఏ.క్రిష్ణకిరణ్, ఏ.కళ్యాణ్, వేములశేషు, ఓ.శ్రీధర్, సంపత్, సి.కార్తీక్, కొత్రాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**- కాత్యాయిని మాతగా భువనగాయత్రీ మాత...**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని భువనగాయత్రీ మాత ఆలయంలో గురువారం అమ్మవారు కాత్యాయిని మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రీ హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు డాక ్టర్.రఘునాథరెడ్డి, పీఠాధిపతులు బాలక్రిష్ణస్వామి, వి.యం.హరిసింహానాయుడు, ఐరన్‌షాపు రాము ఆచారి, జి.రమణాచలం, జి.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో నవరాత్రుల్లో భాగంగా దుర్గమాత విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షరాలు ఉప్పరి శాంతి, ఉత్సవ కమిటీ నాయకులు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయురాలు టిడిపి నాయకులు బండి జయరాజు మాతృమూర్తి

**(మొదటి పేజీ తరువాయి ) :** అమె స్వగృహంలో గురువారం రాత్రి సంతాపసభ న్విహించారు. నియోజకవరక్గంలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు కీ.శే. బండి భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీ.శే.బండి భాగ్యమ్మ, భర్త కీ.శే. బండి రంగయ్య కుటుంబము మంచితనానికి మారుపేరన్నారు. తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారన్నారు. బండి జయరాజు ఇంజనీరింగ్ పట్టభద్రుడుగా చదివించారనీ, రెండవ కుమారుడు బండి శ్రీనివాసులు గ్రూపు -1 కు ఎంపికయ్యారు. అనంతపురం జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారన్నారు. వీరి కుటుంబానికి మంచి పేరు ఉన్నందన నాడు కీ.శే.అర్లపాటి రామిరెడ్డి గ్రామ ప్రజల నాయకుల మద్దతుతో బండి జయరాజు భార్య బండి రమణమ్మను నె హ్రూనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మండలంలో అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. అదేవిధంగా నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్‌గా బండి జయరాజు పనిచేశారనీ, అదేవిధంగా నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థిగా 2019లో ఎంఎల్‌ఏగా పోటీ చేశారన్నారు. బండి రమణమ్మ శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తగా పనిచేశారు. నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా బండి రమణమ్మ కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు సబ్‌రిజిస్ట్రార్ మౌల, విశ్రాంత సీనియర్ సహాయకులు వరమయ్య, తలారి హనుమంతు, వెంకటస్వామిగౌడు మాలమహానాడు నాయకులు వెంకటేష్, నాగేంద్ర, నాగన్న, మధు, చిన్న నారాయణ, నాగరాజు శ్రీనివాసులు, బందుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న స్నేహబంధం

**రుద్రవరం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త ;**



స్నేహానికి నిజమైన నిర్వచనం ఇచ్చేలా రుద్రవరం కన్యకాపరమేశ్వరిజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మరోసారి తమ గొప్ప మనసును చాటుకున్నారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలు మునెమ్మకు అనారోగ్యం కారణంగా ఆర్థికసాయం చేసి ఆపదలో అండగా ఉంటామని మరోసారి నిరూపించారు. మునెమ్మ చెవిలో రంధ్రం పడటంతో తీవ్రమైన నొప్పితో బాధపడుతుండగా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు శస్త్రచికిత్స చేయలని, అందుకు సుమారు రూ.50వేలు వ్యయమవుతుందని చెప్పారు. లారీడ్రైవర్‌గా పనిచేస్తున్న ఆమె భర్త కిరణ్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి ఆదాయం కుటుంబ పోషణకు మాత్రమే సరిపోవడంతో ఇంత పెద్ద మొత్తంలో శస్త్రచికిత్స చేయించుకోవడం వారికి కష్టంగా మారింది. దీంతో మునెమ్మ తన తోటి పూర్వ విద్యార్థులకు తన పరిస్థితిని తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వెంటనే స్పందించారు. ఈ వార్త నిజమని నిర్ధారించుకున్న తర్వాత ఎవరికి తోచిన సాయం వారు అందించి బ్యాచ్ తరపున గురువారం రూ.40వేలు ఆర్థికసాయం అందించారు. గతంలో ఇలాంటి సాయం చేసేందుకు కేవలం అబ్బాయిలు మాత్రమే ముందుండే వారు. ఇటీవల జరిగిన ఆత్మీయసమావేశంలో అమ్మాయిలు ముందుకు వచ్చి తాము బ్యాచ్‌కి తోడుగా ఉంటామని చెప్పి ఆర్థికసాయం అందించడం విశేషం. గతంలో కూడ ఈ బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రులలో సుమారు 13మందికి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకునే వాడే నిజమైన మిత్రుడు అని మాబ్యాచ్ రుజువుచేసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటిఎన్నో కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు. వీరిసహాయంఎంతో మందికి స్ఫూర్తి నిచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో హుసేని, మస్తాన్, అనిల్, సురేంద్ర, చౌడయ్య, పాములేటి, జగన్, పాల్గొన్నారు.

## శ్రీబాలా త్రిపురసుందరి దేవిగా అమ్మవారు

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః**




ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం శ్రీబాలా త్రిపురసుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని శ్రీబాలా త్రిపురసుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలునిర్వహించారు. ఆర్యవైశ్య కమిటీ సభ్యులకు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరిష్ బాబు, ఉపాధ్యక్షులు గుండా నాగప్రదీప్, శివచరణ్, కార్యదర్శి గోవిందరాజులు, సుబ్రమణ్యం, గుండా మణి వెంకటేశ్వర్లు, చక్రపాణి, మహిళా కార్యవర్గ అధ్యక్షులు సుజాత, సభ్యులు లత, అధిక సంఖ్యలో భక్తులుపాల్గొని అమ్మవారి దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## వేంపెంట సర్పంచ్ ఫిర్యాదుపై విచారణ చేసిన డిపీఓ

**- స్వామిత్వ సర్వేను త్వరగతిన పూర్తిచేయాలి**

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః** వేంపెంట గ్రామ సర్పంచ్ కె మాణిక్యమ్మ పీజీఆర్ఎస్‌లో గ్రామంలోని రోడ్ల విస్తరణ పనులకు కొందరు వ్యక్తులు అటంకం కలిగిస్తున్న విషయంపై ఫిర్యాదుచేశారు. ఈఫిర్యాదుపై కలెక్టర్ అదేశాల మేరకు డిపీఓ లలితాబాయి పాములపాడు ఎంపీడిఓ కార్యాలయంలో వేంపెంట సర ్పంచ్ మాణిక్యమ్మతో విచారించారు అందుకు మాణిక్యమ్మ ఎస్సీ కాలనీలోని రోడ్డు విస్తరణ చేస్తుండగా కొంతమంది అటంకం చేస్తున్నారని తెలపడంతో అందుకు డిపీఓ మాట్లాడుతూ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఏవరైతే అటంక పరుస్తున్నారో గ్రామ పంచాయితీ తరుపున నోటీసులు ఇచ్చి రెవిన్యూశాఖ, పోలీస్‌శాఖ అధికారులకు తెలిపి వారి అనుమతితో వారి ఆధ్వర్యంలో విస్తరణ పనులు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పంచాయితీకార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేసి పంచాయితీ కార్యదర్శులకు మండలంలోని 9 గ్రామాల్లో స్వామిత్వ సర్వే జరుగుతుందని ఈనెల చివరి నాటికి సర్వేపూర్తిచేయాలని అదేశించారు. విధుల పట్ల్ల అలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, డిప్యూటి ఎంపీడిఓ సులోచన, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.


## రాంకో ఆధ్వర్యంలో స్వచ్ఛతహిసేవా కార్యక్రమం



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురువారం ఇండియన్ బ్యూరో అఫ్ మైన్స్ వారి అదేశాల మేరకు స్వచ్ఛతహి సేవా స్వచ్ఛోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రాంకో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈసందర ్భంగా డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి స్వచ్ఛతహిసేవా అనే కార్యక్రమం ద్వారా ప్రతిఒక్కరు శుభ్రతను జీవితంలో భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. తాగునీటి పరిశుభ్రత, ఇంటి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యపరమైన శుభ్రతపై ఆయన ప్రజలకు వివరించారు. కేవలం వైద్యసేవలతో మాత్రమే కాకుండా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరగడం ఎంతో అవసరమని ఆయన గ్రామ ప్రజలకు తెలిపారు. ఈవైద్యశిబిరంలో గ్రామంలో 217 మంది వైద్యసేవలు వినియోగించుకొని రెండు నెలలకు సరిపడు మందులు పంపిణిచేసినట్లు డా.శశిధర్ తెలిపారు. మైన్స్ జిఎం అజ్మల్ అహ్మద్, రాంకో సంస్థ ఉద్యోగులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిమాన్వితుడు.. గంజహళ్ళి బడేసాహెబ్

**గోనెగండ్ల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**



కులమతాలకు అతీతంగా..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిలుతున్న గంజహళ్ళి బడేసాహెబ్‌స్వామి వారికి ప్రతి అమవాస్య రోజున ,ప్రతి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమవాస్య ,గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఫాతేహాలు నిర్వహించుకోని రాత్రి నిద్రా చేస్తే మంచిదని భక్తులు నమ్ముతరు. మహత్మ బడేసాహెబ్‌స్వామి చిన్న వయస్సు నుంచే నమ్మశక్యం కాని మహిమలు చూపించేవారని భక్తులు పెర్కొంటారు. బడేసాహెబ్‌స్వామి తాను ఉన్నచోటి ను ంచే ప్రముఖ్య పుణ్యక్షేత్రలను భక్తులకు చూపించే వారని ,ఎన్నో మహిమలు చుపించి భక్తులను మైమరింపిచేవారని దర్గా పీఠధిపతులు గ్రామా పెద్దలు తెలిపారు. ఇక్కడకి వచ్చే వేలది భక్తులకు ప్రతి గురువారం ఉచితంగా అన్నదానం కార్యక్రమం చెపడుతారు. అలాగే ప్రతి అమవాస్య రోజున భక్తులకు ఉచిత అన్నదానం చేస్తున్నాట్లు దర్గా నిర్వహకులు తెలిపారు.

## సబ్‌జైల్ ను తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**నందికొట్కూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** స్తానిక ఉపాకారాగారాన్ని(సబ్‌జైల్) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి.లీలావెంకటశేషాద్రి గురువారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జడ్జి జైలును పరిశీలించి ముద్దాయిలను మీకు భోజనం, వైద్య సదుపాయలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎదైన సమస్య ఉంటే కారాగారంలోని ఉచిత న్యాయ కేంద్రం ద్వారా న్యాయ సహాయం పొందవచ్చునన్నారు. జైలు సూపరిండెంట్ కె.రఘునాథ్‌రెడ్డి, ప్యానల్ న్యాయవాది కె.వెంకటేశవ్వర్లు, మెడికల్ ఆఫీసర్ డా.ప్రవీణ్‌కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు-టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**

రైతులకు యూరియా కొరత ఉంది అంటు వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం మానుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, నజీర్‌సాహెబ్, టౌన్ అధ్యక్షుడు రహంతుల్లా, తిమ్మారెడ్డి, కాం ట్రాక్టర్ షేక్షావాలి అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ పార్టీ కార్యాలయం నందు మండల టీడీపీ నాయకులు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని యూరియా కొరత లేదని వారు అన్నారు. అలాగే యూరియా గోనెగండ్ల మండలంలోని దాదాపు 31,900 యూరియా బస్తాలు రైతులకు ప్రభుత్వం అందించిందని అన్నారు. ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా బస్తాలు అందించాలని అధికారులకు సూచించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ చంద్రశేఖర్, శ్రీధర్‌నాయుడు, అలువాల సర్పంచ్ డా, భాషా, మాజీ సర్పంచ్ రంగముని, కున్నూరు రమణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఫకృద్దిన్, మిన్నల్లా, రామాంజినేయులు, గాజులదిన్నె ప్రభాకర్, చిన్ననేలటూరు నాగన్న, పెద్దయ్య, కౌలుట్లయ్య నాయుడు, కొండల్ షఫి, కౌల్లుట్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి

**మద్దికెర, సెప్టెంబరు 25, ప్రభాతవార్త;**

అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని మండల సూపర్‌వైజర్ త్రివేణి పేర్కొన్నారు. మద్దికెర మండలానికి సంబంధించిన ఇన్‌చార్జి సూపర్‌వైజర్ త్రివేణి గురువారం విలేకరులతో మాట్లాడారు. వార్తా దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన సీడీపీఓ లలిత ఆదేశాల మేరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలను తాను సందర్శించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడడం జరిగిందన్నారు. అందరూ లబ్ధిదారులు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి అన్ని రకాల సరుకులు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న 25 గుడ్లు, 5 లీటర్లు పాలు, 3 కేజీల బియ్యం ప్యాకెట్లు, 500 గ్రాములు ఆయిల్, ఒక కేజీ దాల్ గర్భిణులకు, బాలింతలకు మొబైల్ ఫేషియల్ యాప్ ద్వారా అందజేస్తున్నారన్నారు. తమ విచారణలో సక్రమంగా నిర్వహణ కొనసాగుతుందన్నారు. అలాగే రెండో శనివారం కూడా మండలం మొత్తం కూడా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తాయన్నారు.

## మాలల సమస్యలపై స్పందించాలని కలెక్టర్‌కు వినతి

**కోడుమూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః**



మాలల సమస్యలపై స్పందించాలని కోరుతూ గురువారం జిల్లా మాల మహానాడు ప్రధానకార్యదర్శి మాల మునిస్వామి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎ.సిరికి వినతి పత్రం అందజేశారు. జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చిన కలెక్టర్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిసి మాలల సమస్యల గురించి వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాల మహానాడు సంఘం సభ్యులు కేదాస్, మద్దిలేటి, బి.సంజన్నలు ఉన్నారు.

## కృష్ణాపురంలో ఎక్ దిన్ ఏక్ గంటా ఏక్ సాత్ కార్యక్రమం

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛతాహి సేఆ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడిఓ నూర్జహాన్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణాపురం గ్రామంలో ఏక్ దిన్ ఏక్ గంటా, ఏక్ సాత్ కార్యక్రమం అనగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి హరిగోపాల్ హజరయి మాట్లాడుతూ ఒక గంట శ్రమదానంతో గ్రామంలోని పలు ప్రాంతాల్లోని అపరిశుభ్రతలను తొలగించుకోవచ్చన్నారు. గ్రామపంచాయితీలోని అన్నిగ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోనుటకు ఒక గంట శ్రమదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం అధికారులు గ్రామంలోని రైతులను శాలువ పూలమాలలతో సన్మానించారు. మండల తహశీల్దార్ జ్యోతిరత్న కుమారి, ఎంఈవో శోభా వివేకవతి, వెలుగు ఏపీఎం విజయగోపాల్, ఉపాధి ఏపీవో ప్రతాప్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి, విఆర్వో గోవిందరెడ్డి, పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ అజీజ్, ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, మండల నాయకులు శివారెడ్డి, రఘురామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## మైపర్‌లో ఘనంగా ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః**



నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసి కళాశాల యందు గురువారం ఫార ్మసిస్టు దినోత ్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర ్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ జయరాముడు మాట్లాడుతూ సమాజం పట్ల, ఫార ్మసిస్టుల యొక్క బాధ్యతను వివరించారు. మందులపై వాటి వాడకంపై అవగహన కలిగివుండాలని ఫార్మసిస్టులకు సూచించారు. ఈసందర ్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్ మాట్లాడుతూ ఫార్మసిస్టుల యొక్క బాధ్యతలు గుర్తుచేస్తు ఎలా చదవాలి, ఎలా చదివితే గొప్పవ్యక్తులుగా మారుతారు అనే విషయాన్ని వివరించారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ నూతన విద్యావిధానం గురించి ఫార్మసిస్టు యొక్క బాధ్యత గురించి రిసర్ ్చ అండ్ ఇన్నోవేషన్ గురించి వివరించారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్ ్థల వివిధ రకాల షాట్ విడియో ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ ఫార్మసి మోడల్స్ తదితర పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డా.సతీష్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ భాస్కర్ పాల్గొన్నారు.

## స్వచ్ఛతవైపు అడుగులు వేద్దాం...

**హాలహర్వి, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**

గ్రామాల్లో ప్రతిఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగు వేయాలని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. గురువారం మండలంలోని చింతకుంట గ్రామంలో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిసరలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ప్రభుత్వం పంపిణీ చేసిన బుట్టలో వేసుకుని పారిశుద్ధ్య కార్మికులకు బండిలో వేయాలన్నారు. కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుద్ధ్యం లోపించకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపడతామన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ నాగరాజు, సర్పంచ్ సద్దాంహుసేన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి

**- ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**



ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని ఆదోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన సూచించారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ప్రతిఒక్కరూ చట్టాల గురించి, వాటి హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. సమస్యలు ఏర్పడితే పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ఉచిత న్యాయ సలహా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, టూటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## వైద్యకళాశాలల ప్రైవేటీకరణ రద్దుచేయాలి

**కొత్తపల్లె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ః**

రాష్ట్ర ప్రభుత్వం వైద్యకళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహారించుకోవాలని ప్రభుత్వ అధీనంలోనే వాటిని నిర్మించి నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం, సిపిఎం పార్టీ కొత్తపల్లె మండల కార్యదర్శి ఎన్ స్వాములు, మండల నాయకులు సంజీవరాయుడులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య వైద్యరంగంలో ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఇప్పటికే సాధారణ విద్యలో 50 శాతానికి పైగా ప్రైవేట్‌పరం అయిందన్నారు. ఇప్పటికే వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా పోయింది. ఆరోగ్యశ్రీని కూడ ప్రైవేట్‌పరం చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో ఉన్నది 10 వైద్యకళాశాలలకు అదనంగా మరో 17 వైద్యకళాశాలలను కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు చెప్పారు. వీటిలో 10 కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని ఇటీవల మంత్రివర్గం తీర్మాణించడం జరిగింది. దీనివల్ల వైద్యకళాశాలల సీట్లు పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉండవన్నారు. ఈప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమా పెట్టుబడిదారుల, కాంట్రాక్టర్ల సంక్షేమం కోసం పనిచేస్తుందా అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం పేదలకు మధ్యతరగతి ప్రజలకు అణగారినవర్గాలకు వైద్యవిద్యను దూరం చేస్తుందని వెంటనే ఈవిధానాన్ని మార్చుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో ఈప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు.

## కొక్కెరవ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలి

**కొత్తపల్లె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**

కోళ్లకు సంక్రమించే కొక్కెర వ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి ఆశోక్‌కుమార్ రైతులకు తెలిపారు. ఆయన గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ పంచాయితీ జడ్డువారిపల్లె గ్రామంలో పశువైద్యసహాయకుల సి బాలు ఆధ్వర్యంలో కోళ్ళకు కొక్కెరవ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిగురువారం అన్నిగ్రామ పంచాయితీల నందు కోళ్ళకు కొక్కెర తెగులు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తామన్నారు. రైతులు పాడి పెంపొందించుకోవడానికి సెక్స్ సార్టెడ్ సమెన్ అందుబాటులో ఉందన్నారు. దీని వల్ల 90శాతం అడదూడలు జన్మించే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు తెలిపారు.

## ఉపాధి కూలీలకు ఈకేవైసీ చేయండి

**- ఎంపీడీఓ జ్యోతి**

**దేవనకొండ, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**

ప్రతి శ్రామికుడికి, ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించి ఫేస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఎంపీడీఓ జ్యోతి ఆదేశించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఎంపీడీఓ ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమై మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ఈకేవైసీ చేయడం వల్ల వారికి సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. అలాగే హార్టికల్చర్ కింద పండ్ల మొక్కలను త్వరగా పూర్తి చేయాలన్నారు. మీకు ఇచ్చిన టార్గెట్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. కోర్సు డైరెక్టర్ సురేష్, ఏపీఓ రాజునాయక్, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఈఓఆర్డీ పద్దతి మార్చుకోవాలని ఆగ్రహం



**ఆస్పరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాలలో శానిటేషన్ తప్పని సరిగా చేయించాలని డీపీఓ బాస్కర్ ను ఈఓఆర్డీని ఆదేశించారు, గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో బాలుర హాస్టల్ నందు చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఈఆర్డీ పద్దతి మార్చుకోవాలని బి.ఎల్.పి.ఓ. ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి సేకరించి చెత్త సంపద కేంద్రానికి తరలించాలని పంచాయితీ అధికారులకు సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాలలో ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని తెలిపారు. ఈవోర్డీ విజయబానుపై ఫిర్యాదులు వస్తున్నాయని సిబ్బందితో సఖ్యతతో ఉండి గ్రామాలలో పర్యటించి సమస్యలు పరిష్కారించాలన్నారు.

## సమగ్ర సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు

**కొత్తపల్లె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**

పంటలపై వచ్చే చీడపీడల తెగుళ్ళ నివారణకు సకాలంలో సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, రవి గౌడ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తపల్లి కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లి వారి ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం రైతులకు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూసార అధారిత ఎరువుల యాజమాన్యం చేపట్టి సాగుఖర్చు తగ్గించాలని, సమగ్ర సస్యరక్షణ విధానాల ద్వారా తెగుళ్ళ యాజమాన్యం చేపటా ్టలన్నారు. కంది, మినుము, వరిలోని మేలైన రకాల వాడకం అలవర్చుకోవాలన్నారు. పాడిపంట సమగ్రంగా అచరించి అధికదిగుబడులు పొందాలనా ్నరు. వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం, ఏపీఎం పుల్లయ్య, వెలుగు సీసీ నరసింహులు, రైతులు పాల్ొ్గన్నారు.

## బాధితా కుటుంబాలను పరామర్శించిన రఘునాథ్‌రెడ్డి

**మంత్రాలయం, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**



మంత్రాలయం నియోజకవర్గంలోని వగరూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వీరారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతిచెందాడు. యువ కార్యకర్త కురువ వీరనాగుడు గుండె సమస్యతో, ఎరిగేరి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త రామాంజులు అక్క ఈరమ్మ గత రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు ఎన్.రఘునాథ్‌రెడ్డి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితా కుటుంబాలకు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నివాళులు అర్పించిన వారిఓల టీడీపీ నాయకులు ఎరిగేరి రామలింగ, గిడ్డయ్య, భీమన్న, భీమేష్, వగరూరు పవన్, వీరారెడ్డి, గోపాల్, లింగప్ప, రమేష్ ఉన్నారు.

## రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలి

**దేవనకొండ, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**



రైతులు వ్యవసాయ అధికారుల సలహాలను పాఇంచి అధిక దిగుబడులు సాధించాలని ఏరువాక కేంద్రం సీనియర్ సైంటిస్టు సుజాత, మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి సూచించారు. గురువారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో నాగన్న పొలంలో సాగుచేసిన పత్తి పంటను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ పత్తి పంట ఆకులు ఎర్రగా వాడడం వల్ల దాని నివారణకు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి వారానికి ఒకసారి పిచికారి చేయాలన్నారు. ప్తి పంటలో ఎకరాకు 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలు పెట్టుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల గులాబీ రంగు పురుగును నివారించుకోవచ్చన్నారు. అలాగే పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు సైఫార్ మిత్రిన్ 2 ఎంఎల్ లేదా లమ్డా సైహాలోత్రిన్ 2 ఎం.ఎల్ లీటర్‌నీటిఓ కలిపి పిచికారి చేయాలన్నారు. వీరి వెంట రైతులు, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

## కాళికామాత ఆలయంలో గాయత్రి దేవిగా అమ్మవారు


**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**



పట్టణంలోని విశ్వరూపనగర్‌లోని శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రధాన అర్చకులు విల్లునూరు చంద్రశేఖర్ ఆచారి, లోకేష్ ఆచారిలు అమ్మవారిని గాయత్రిదేవిగా అలంకరించారు. ఈసందర ్భంగా వడ్ల రామభద్రయ్య ఆచారి ధర్మపత్ని జయలక్ష్మి, పి బ్రహ్మయ్య ఆచారి ధర్మపత్ని దీప, సాయంత్రం ముత్తలూరు సురేష్ ఆచారి ధర్మపత్ని లక్ష్మీప్రసన్న ఉభయదారులుగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ ్యలు, భక్తులు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవిగా అమ్మవారి దర్శనం

**ఆస్పరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఆస్పరి సమీప రామతీర్థ క్షేత్రంలోవెలసిన వేదమాత గాయత్రిమాత ఆలయంలో శ్రీకాత్యానిదేవిగా, స్తానిక కన్యకిపరమేశ్వరి ఆలయంలో వాసవిమాత కాత్యాయనిదేవిగా, మండల పరిధిలోని జోహారాపురం గ్రామంలో వెలసిన పెద్దమ్మ అవ్వ కాత్యాయనిదేవిగా నవరాత్రులలో భక్తులకు గురువారం దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు.

# గుండె వ్యాధుల పట్ల అవగాహన అవసరం

**సెప్టెంబర్ 29 వ తేదిన ప్రపంచ హృదయ దినోత్సవం పోస్టర్ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబర్ 25: ప్రభాతవార్త** గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు..గురువారం కలెక్టర్ ఛాంబర్ లో కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ దినోత్సవం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్న సందర్భంగా కలెక్టర్ పోస్టర్ ను విడుదల చేశారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం, శరీరానికి అనువైన వ్యాయామం, దుర లవాట్లుకి దూరంగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందన్నారు..ప్రస్తుత కాలంలో గుండె జబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన చాలా అవసరం అని కలెక్టర్ అభిప్రాయ పడ్డారు.. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఈ నెల 29వ తేదిన కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిపుణులైన డాక్టర్లు గుండె వ్యాధులు రావడానికి కారణాలు, రాకుండా ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు..డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ మరియు హార్ట్ ఫౌండేషన్ సెక్రటరీ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ కర్నూల్ లో హార్ట్ ఫౌండేషన్ 2002 సంవత్సరంలో మొదలు పెట్టడం జరిగిందని, అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరము సెప్టెంబరు 29వ తేదిన ప్రపంచ హృదయదినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో గుండె పోటు రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దాని మీద వైద్యులు అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే అత్యుత్తమ సేవలు అందించిన డా.పి.సిరాత్, సీనియర్ కార్డియాలజీ, అపోలో ఫార్మసీ, హైదరాబాద్ వారికి ఈ సంవత్సరం ఔట్ స్టాండింగ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ తరపున అందజేయడంజరుగుతుందని తెలిపారు.. కార్యక్రమం లో హార్ట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లు కల్కూర చంద్రశేఖర్, డా.భవాని ప్రసాద్, ట్రెజరర్ రాముడు, సభ్యులు శర్మ, లక్ష్మణ్, వాసుదేవ మూర్తి, ప్రహ్లాద్, జగన్నాథ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యం - కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 25. ప్రభాత వార్త :**
జిల్లాను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అన్నారు. గురువారం స్వచ్ఛతా హీ సేవ - 2025 లో భాగంగా"ఏక్ దిన్ - ఏక్ ఘంట - ఏక్ సాత్" కార్యక్రమంలో తుంగభద్ర నది తీరంలో కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చెత్తను కాలువల్లో వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రమే అందజేయాలని సూచించారు. తడి, పొడి చెత్త వేరు వేరుగా వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు తప్పనిసరిగా గ్లౌజులు, మాస్కులు ధరించాలని, వారికి నిరంతరం



ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ప్రజారోగ్య అధికారిని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు పోషకాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఎస్ఈ శేష సాయి, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రూ.20.26 లక్షల స్టాంపుల సుంకం నష్టం రికవరీ

**: లోకాయుక్తలో ఫిర్యాదు మేరకు సబ్ రిజిస్ట్రారు జరిమానా..**

**కర్నూలు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధీ :**
ఉపలోకాయుక్త పి.రజని అప్పటి సబ్ రిజిస్ట్రార్, ఎస్.ఆర్.ఓ., ఆదోని, ఆర్.రాజశేఖర్పై ఆదోనికి చెందిన వై.రామక్రిష్ణ దాఖలు చేసిన ఫిర్యాదు (ఫిర్యాదు నెం.246/2024/బి1)పై విచారణ జరిపి పరిష్కరించారు. అప్పటి ఆదోని సబ్ రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ, సరైన స్టాంప్ డ్యూటీ విలువ స్వీకరించకుండా తక్కువ స్టాంపు డ్యూటీకి డాక్యుమెంట్ నెం.5352/2023ని నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం ద్వారా అవినీతికి పాల్పడ్డారని, తద్వారా భారతీయ స్టాంపుల చట్టంలోని సెక్షన్ 27లోని నిబంధనల ప్రకారం రాష్ట్ర ఖజానాకు రూ.20,26,200/ ఆర్థిక నష్టం వాటిల్లిందని ఫిర్యాదుదారుడు ఆరోపించారు.లోకాయుక్త సంస్థ జారీ చేసిన నోటీసులకు స్పందిస్తూ, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్, ఏపి, విచారణ నిర్వహించగా, ఆదోని సబ్ రిజిస్ట్రార్ ఆర్. రాజశేఖర్ దస్తావేజు నెంబరు.5352/2023ను సరైన స్టాంపు డ్యూటీ లేకుండా రిజిస్ట్రేషన్ చేసినట్లు ఋజువు కావడంతో సదరు లోటు స్టాంప్ డ్యూటీ సొమ్ము రూ.20,26,200/లను సంబంధిత పార్టీల నుండి వసూలు చేయటమేకాక సదరు సబ్రిజిస్ట్రార్ ఆర్. రాజశేఖర్పై క్రమశిక్షణా చర్యల క్రింద 1991 ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ సి.సి.ఎ. నియమాల ప్రకారం, 3 సంవత్సరాల పాటు ఇంక్రిమెంట్ను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.పై విషయంలో అధికారుల దిద్దుబాటు చర్యలు మరియు క్రమశిక్షణా చర్యలను పరిగణనలోకి తీసుకుని, గౌరవనీయ ఉన లోకాయుక్త పి.రజని ఈ ఫిర్యాదును మూసివేస్తూ, ఈ అక్రమాన్ని లోకాయుక్త సంస్థ దృష్టికి తీసుకురావడంలో ఫిర్యాదుదారుడు చూపిన చొరవను అభినందించారు.

# వాహన మిత్ర గడువు పెంచాలి.. ఏఐటియుసి డిమాండ్

**కర్నూలు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :**
వాహన మిత్ర గడువు పెంచి అందరికీ 15000 రూపాయలు ఇవ్వాలనిఎటువంటి షరతులు లేకుండా ప్రతి కార్మికులకు వాహన మిత్ర ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునేప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆటో కార్మికులు ధర్నా చేపట్టారు ఈ ధర్నా కార్యక్రమానికి ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఆర్ రాము అధ్యక్షతన జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునేప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఆటో కార్మికులను ఆదుకుంటామని చెప్పి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాహన మిత్ర ద్వారా ప్రతి కార్మికునికి 15వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని చెప్పడం జరిగింది కానీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాహన మిత్ర ద్వారా 15000 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రతి ఆటో కార్మికుడు అప్లై చేసుకోండి అని చెప్పడం జరిగింది కానీ కార్మికులు సచివాలయం దగ్గరికి వెళ్లి అప్లై చేసుకోవడానికి వెళ్తే సర్వర్లు పనిచేయడం లేదు కానీ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 లక్షల మంది డ్రైవర్లు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ సమయం ఇచ్చింది సచివాలయంలో సర్వర్లు పనిచేయడం లేదని చెప్తున్నారు దీనివల్ల ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల 70 వేల మందికి ఆటో కార్మికులు కూడా వాహన




మిత్ర వచ్చే అవకాశం లేదని మరల రాష్ట్ర ప్రభుత్వం కొత్త దరఖాస్తులకు మూడు రోజులు సమయము ఇచ్చింది దీనిలో కూడా సర్వర్లు పనిచేయటం లేదని అక్కడున్న సచివాలయం అధికారులు చెప్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల దృష్టి ఉంచుకొని వాహన మిత్రులకు అప్లై చేసుకోవడానికి గడువు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఆర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మా న్యాయమైన డిమాండ్లు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జీవో నెంబర్ 21 31 రద్దు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు ఈ జీవో రద్దు చేయలేదు ఈ అసెంబ్లీ సమావేశంలో జీవో రద్దు చేయాలని కార్మికులకు ఆటోనగర్ ఏర్పాటు చేసి సొంత స్థలాలు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం సొంత గృహాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు వాహన మిత్ర ద్వారా పాత యజమానుల లేరని పేర్లతో 50 పైగా డ్రైవర్లకు వాహన మిత్ర ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా వాహన మిత్ర 15000. వేల రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు ఆటోవర్కర్ నాయకులు నాగరాజ్. జయరాం రెడ్డి. ఈశ్వర్ రెడ్డి. అబ్బాస్ రఘు భాష .కొండల్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు


# వైసిపి పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయి



**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
రాష్ట్ర వైయస్సార్ టి యు సి అధికార ప్రతినిధిగా నియమితులైన ఉలిందకొండ కే.వీ రమణా రెడ్డి వైఎస్ఆర్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తలకు పదవులు వస్తాయనీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కార్పొరేటర్ దండు లక్ష్మీ కాంత్ రెడ్డి, బస్తిపాడు రమణారెడ్డి, పందిపాడు శివశంకర్ రెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, బొల్లవరం చాంద్ బాషా, సాయి మరియు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# గాయత్రీదేవిగా.. అమ్మవారు

**ప్యాపిలి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**



ప్యాపిలి పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రతిరోజు వివిధ అలంకారాలు చేస్తున్నట్లు, దసరా నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజా మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు బైసాని సురేష్, కార్యదర్శి రమేష్ కుమార్, కోశాధికారి జొన్నలగడ్డ హరి తదితరులు పాల్గొన్నారు...

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**- మరో వ్యక్తికిఇ తీవ్రగాయాలు**
**- ఓజీ సినిమా చూసివస్తుండగా ప్రమాదం**

**గోనెగండ్ల,సెప్టెంబరు,25, ప్రభాతవార్త :**



గోనెగండ్ల మండల పరిధిలోని లింగందిన్నె క్రాస్ రోడ్డు దగ్గర గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మాచాపురం గ్రామానికి చెందిన బోయ మోహన్ (33) అనే యువకుడు మృతి చెందాడు.అలాగే చాకలి శ్రీరాములు అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి.గోనెగండ్ల పోలీసులు అందించిన సమాచారం మేరకు దేవనకొండ మండలం మాచాపురం గ్రామానికి చెందిన బొయ మోహన్,చాకలి శ్రీరాములు స్నేహితులు అయితే డిప్యూటీ సీఎం,సిని హీరో పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ సినిమా బెన్ఫిట్ షోను చూసేందుకు గాను మాచాపురం నుంచి ద్విచక్రవాహనంపై బుధవారం రాత్రి ఇద్దరు కలసి కోడుమూరు కు వచ్చారు.రాత్రి సినిమాను చూసి మాచాపురం గ్రామానికి వెళ్లారు.అయితే గురువారం తెల్లవారుజామున మరో సారి ఓజీ సినిమాను చూసేందుకు మోహన్,శ్రీరాములు మళ్లి కోడుమూరు కు దిచక్రవాహనంపై వస్తుండగా లింగందిన్నె క్రాస్ రోడ్డు దగ్గర గుర్తు తెలియని వాహనం ద్విచక్రవాహనం ఢీ కొన్నది.దీంతో బోయ మోహన్ అక్కడిక్కడే మృతి చెందగా శ్రీరాములుకు తీవ్రగాయాలయ్యాయి.శ్రీరాములుని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మోహన్ భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# వికసిత్ భారత్ క్విజ్ పోటీలు యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ లో పాల్గొనండి

**- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**




**కర్నూలు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
యువజన సంక్షేమ శాఖ-సెట్కూరు కర్నూలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతి సంవత్సరం జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన ఉత్సవం నిర్వహిస్తుందని, 2026 జనవరిలో న్యూఢిల్లీలో జరగనున్న ఈ ఉత్సవాన్ని వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ రూపంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలో వికసిత్ భారత్ ఛాలెంజ్ ట్రాక్లో భాగంగా సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 15, 2025 వరకు దేశవ్యాప్తంగా ఆన్లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతను"మై భారత్ పోర్టల్" ద్వారా నిమగ్నం చేయడం, జ్ఞానం పెంపొందించడం, నాయకత్వాన్ని ప్రోత్సహించడం ఈ పోటీ లక్ష్యమని కలెక్టర్ చెప్పారు. వివరాలు ఆన్ లైన్ లో ఉన్నవి. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి లక్ష్మినారాయణ, క్లస్టర్ యూనివర్సిటీ డీన్ డా. మహమ్మద్ వాయిస్, సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న దర్శనంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి,సెప్టెంబర్25,ప్రభాతవార్త**
శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామిని శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.స్వామి,అమ్మవార్లకు వారు ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు పూజలు జరిపించి వారికి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ రైతన్నలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ మల్లన్నను వేడుకున్నామన్నారు.ఈ కార ్యక్రమంలో బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అహోబిలంలో వైభవంగా సుదర్శన హోమం, పూర్ణహుతి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో గురువారం శ్రీలక్ష్మీ నరసింహాస్వామి జన్మనక్షత్రమైన స్వాతి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ ఆధ్వర్యంలో సుదర్శన హోమం చేసి పూర్ణహుతి నిర్వహించారు. శ్రీప్రహ్లాదవరదస్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చేరివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీ మహాలక్ష్మిదేవిగా శ్రీకన్యకాపరమేశ్వరీదేవి

**నందికొట్కూరు,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:**



దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శ్రీ కన్యకాపరమేశ్వరీదేవి మూలవిరాట్ శ్రీగజకామక్షిదేవిగా మరియు ఉత్సవమూర్తి శ్రీమహాలక్ష్మి దేవిగా అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం శ్రీసుంకులాపరమేశ్వరీదేవి ఆలయంలో ప్రసత్యేక అలంకారంలో కాత్యాయనిదేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. అలాగే పట్టణంలోని వివిధ ఆలయాలలో అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శన మిచ్చారు.

# కుష్మాండ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీచౌడేశ్వరీదేవి

**బనగానపల్లె, సెప్టెంబర్ 25, ప్రభాతవార్తః**



బనగానపల్లె మండలం నందవరంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు దేవిశరన్నవరాత్రుల్లో నాల్గవరోజు సందర్భంగా అమ్మవారిని ఉదయాన్నే సుప్రభాత సేవతో మేలుకొల్పి ప్రాతకాలది విశేషపూజ, అష్టఐశ్వర మహామంగళ నీరాజనం, తీర్థప్రసాద విని యోగం చేయడం జరిగింది. అనంతరం యాగశాల నందు ఆలయ అర్చక వేదపండతులు చండీపారాయణ, వేదపారాయణం, హవాయిత పూజలు చేయడం జరిగింది. నాల్గవరోజు అమ్మవారు కుష్మాండ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా సాయంత్ర ప్రాకార రథోత్సవం నిర్వహించడం జరిగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్రెడ్డిలు పర్యవేక్షించారు.

# అక్షరాశ్యతపై.. అవగాహణ పెంచుకోవాలి



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 25,ప్రభాతవార్త**
పొదుపు మహిళలందరు అర్తిక అక్షరాశ్యతపై అవగామణ పెంచుకోవాలని డిఆర్డిఎ పిడి శ్రీదరరెడ్డి అన్నారు.గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య భవనమునందు 7మండలాలకు చెందిన అర్థిక అక్షర మహిళలకు కోవెలకుంట్ల ఎపియం చంద్రశేఖరు సారథ్యంలో ఇస్తున్న శిక్షణా కార్యక్రమంను పిడి శ్రీదరరెడ్డి తనికీ చేశారు. ఈసందర్భముగాఅయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పొదునపు మహిళ అర్థిక అక్ష్యర్యాశ్యనపై అవగామణ కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి పొదుపు మహిళ డిజిటల్ లావాదేవీలపై అగామణ కలిగిఉండాలన్నారు. అలాగే మన డబ్బులు మన లెక్కలు అనే 10సంఘాలకు (100)మంది ఒకీ నదిని ఎంపికచేయాలన్నారు. ప్రస్తుతముయ అన్ని గ్రూపులకు సంబందించి అన్లైన్ ద్వారా సభ్యుల పొదుపులు, అప్పులవివరాలు మరియు అప్పు నిల్వలు నమోదు చేయడము జరిగిందన్నారు. అనంతరము సభ్యులు అర్థిక అక్షరాశ్యతపై ర్యాలీ చేపట్టారు.

# కొర్రపోలూరులో డెంగ్యూ కేసు నమోదు..



**గడివేముల, సెప్టెంబరు25, ప్రభాతవార్త;**
మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో డెంగ్యూ కేసు నమోదయ్యింది. రిషిత్కు డెంగ్యూ నమోదైనట్లు సమాచారం రావడంతో నంద్యాల జీజీహెచ్ నుంచి సంబంధిత మలేరియా అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ, కార్మికులు గ్రామంలోని కాల్వల్లో అబేట్ ద్రావణాన్ని స్ప్రే చేయించారు. డెంగ్యూ కేసు నమోదు అయిన ఇంటి చుట్టూ పక్కల 60 గృహాల్లో ఫైరథమ్ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా ఎస్యూఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, సూపర్వైజర్ మనోహర్, ఏఎన్ఎం మరియమ్మ, సీహెచ్ఓ శ్రీకాంత్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాసనమండలి ప్యానల్ స్పీకర్గా సభను నడిపించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు

**ఆదోని సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా 6వ రోజు శాసనమండలి సమావేశాలకు ఎమ్మెల్సీ బీ.టీ.నాయుడు హాజరై ప్యానెల్ స్పీకర్గా సభను నడిపించారు. కర్నూలు జిల్లా కోసిగి మండలం జుమ్మాలదిన్నె గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ఆదోనిలో విద్యాభ్యాసం చేసి అంచెలంచెలుగా ఎదిగి న్యాయవాదిగా రాణించి, టిడిపి పార్టీలో చేరినప్పటి నుండి పార్టీకి విధేయుడుగా పని చేస్తూ రెండుసార్లు ఎంపీగా పోటీచేసి, రెండుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికై, పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్గా బాధ్యతలను చేపడుతూ ఆదోని నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్యానల్ స్పీకర్గా వ్యవహరించి సభను నడిపించిన మొదటి వ్యక్తి ఎమ్మెల్సీ బీటీ నాయుడు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని కష్టపడి పార్టీ కోసం పని చేస్తే పదవులు వాటికి అవే వస్తాయని కార్యకర్తల కష్టాలను గుర్తించి పార్టీలో తగిన ప్రాధానమిచ్చే గొప్ప నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆదోని నియోజకవర్గంలో సమస్యలపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆదోని అభివృద్ధికి నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం చరిత్రలో మరోసారి నిలిచిపోయేలా డీఎస్సీ ద్వారా 16,500 మంది ఉపాధ్యాయులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో రెండుసార్లు శాసనమండలి ప్యానల్ స్పీకర్కు గా వ్యవహరించిన ఎమ్మెల్సీ బీటీ నాయుడుపై ప్రజలు టిడిపి కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్త్రీలకు వచ్చే బ్రేస్ట్క్యాన్సరు అప్రమత్తంగా ఉండాలి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 25,ప్రభాతవార్త**
సహజంగా స్త్రీలకు బ్రెస్ట్ క్యాన్సరు,గర్భాశయ క్యాన్సర్లపై చాలా జాగ్రత్తంగా ఉండలాని డాక్టరు డాక్టరు దివ్య, మహబూబ్సుభానిలు చెప్పారు. గురువారము రేవనూరు పిహెచ్సిలో ప్రత్యేక వైద్యశిభిరము నిర్వహించారు. స్వస్థ నారీ సశక్తిపరివార్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ఈ వైద్యశిభిరమును నిర్వహించారు. ఈసందర్భముగా స్త్రీలకు మహిళలకు అన్ని పరీక్షలు చేశారు.



# డోన్లో బిజెపి కొత్త ఆఫీస్ ప్రారంభం

**డోన్, సెప్టెంబర్25,ప్రభాతవార్త**
డోన్ పట్టణంలోని పాతబస్టాండ్,మాకం వీధిలో గురువారం బిజెపి కొత్త కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు హాజరయ్యారు.ఆయనకు డోన్ నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు సందు రమణ,చింతలపేట బొంకూరి రవికుమార్,నాయకులు,కార్యకర్తలు



ఘనంగా స్వాగతం పలికారు.వివేకానంద విగ్రహం నుంచి పాతబస్టాండ్ కార్యాలయం వరకు వారు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం బిజెపి కొత్త కార్యాలయాన్ని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు,నియోజకవర్గ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.